మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

క్రికెట్ ట్రోఫీకి ఎంపికైన క్రీడాకారుడికి అభినందనలు

సిద్దిపేట రూరల్, మార్చి 8, ప్రభాతవార్త : జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారుడు, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా సేవలు అందిస్తున్న క్రికెట్ క్రీడాకారుడు ఎం.డి.సాహెర్ పాషా అల్ ఇండియా సివిల్ సర్వీసెస్(తెలంగాణ) క్రికెట్ ట్రోఫీకి ఎంపికయ్యారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రోత్సాహంతో సిద్దిపేట ప్రాంత క్రీడాకారులు రంజీ, అండర్ 16, అండర్ 14 పోటీలో అడారు.

క్రికెట్ ట్రోఫీకి ఎంపికైన క్రీడాకారున్ని అభినందిస్తున్న మంత్రి హరీష్‌రావు

క్రీడల్లో మంచి నైపుణ్యం కలిగి ఉన్న క్రీడాకారులను మంత్రి ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు.తనదైన టాలెంట్‌తో అల్ రౌండర్‌గా ప్రత్యేక చాటిన ఎ ం.డి.సాహెర్ పాషా అంత రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా సాహెర్ పాషాను మంత్రి హరీష్‌రావుతో పాటు సాయిరాం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, సామలేటీ మహే ష్, విజయ్, మాజిద్,బాబు, మధు అభినందించారు.

ఉపాధి బకాయిలు వెంటనే చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

కంది, మార్చి 8, ప్రభాతవార్త: ఉపాధి హామి పథకంలో కూలి పనులు చేసిన కూలీలకు చెల్లించాల్సిన 6 వారాల బకాయి కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎర్దనూర్ గ్రామంలో ఉపాధి హామి పని ప్రాంతాల్లో మండల కమిటీ ఆధ్వర్యంలో పర్యటించి పనులను పరిశీలించి కూలీలతో పలు విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నాయని మండిపడ్డారు. ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన నీరు, టెంట్, మెడికల్ కిట్టు సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి కూలీ పనిముట్లను అందించాలన్నారు. కూలీ పనులు చేసిన పక్షం రోజుల్లో కూలీ డబ్బులు చెల్లించాలని చట్టం సూచిస్తున్నా 6 వారాలుగా డబ్బులు చెల్లించకపోవడం చట్టాలను ఉల్లంఘించినట్లు కాదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శేఖర్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, శంకరయ్య, సంగీత, లక్ష్మి, రాజమణి, బాగిర్త సుశీల తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కలిసి కట్టుగా కృషి

రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రం అన్ని రంగాలలో ముందున్నట్లే..మహిళలు సైతం ముందుండాలని..బిఆర్ఎస్ సర్కారు అండగా ఉంటుందని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భగా జిల్లా కేంద్రంలో బుధవారం ప్రభుత్ వ డిగ్రీ కళాశాల మైదానంలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో 5కే రన్ కార్యక్రమాన్ని సీపీ శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీ ష్‌రావు న్యాయమూర్తి రఘురామ్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, సీపీ శ్వేత, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులారాజనర్సులతో కలిసి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రం వచ్చిన తర్వాత షీ టీమ్స్ ద్వారా మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు. ప్రతి యేటా 5కే రన్ నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ యోగా,రన్నింగ్, దిన చర్యలో భాగం చేసుకొని ఫిజికల్ ఫిట్నెస్ పెంచుకోవాలన్నారు. కాగా 5కే రన్ పోటీ లలో బాలికల విభాగంలో క్యావ ప్రథమ, హరిక ది ్వతీయ, హిందు తృతీయ స్థానం సాధించారు. బాలురుల విభాగంలో అఖిల్ ప్రథమ, అభిషేక్ ద్వితీయ, అఖిల్ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా నగదు బహుమతి

5కే రన్ విజేతలకు నగదు బహుమతి అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

అందించారు.

సింథటిక్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో పునరుద్ధరించిన సింథటిక్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. సీపీ శ్వేత, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాంలతో కలిసి షటిల్ ఆడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజి తవేణుగోపాల్‌రెడ్డి, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలు అనసూయను సన్మానిస్తున్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

మార్కెట్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన డైరెక్టర్లు

హుస్నాబాద్,మార్చి8,ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దితనోత్సవాన్ని పురస్కరించుకుని బుదవారం రోజున హుస్నాబాద్ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి,వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత కృష్ణమా చారితో పాటు హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివా స్‌రెడ్డి లను మార్కెట్ కమిటి డైరెక్టర్లు పెసరు శ్రీనివాస్,కొత్త కైలా సం, చెన్నబోయిన దేవేందర్,అలుమల్ల ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, చొప్పరి శ్రీనివాస్‌తో పాటు రవిందర్,కొత్త శ్రీనివాస్‌లు శాలు వాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో...

అంతర్జాతాయ మహిళా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో వివిధ రంగాల్లో ప్రజలకు సేవలందిస్తున్న మహిళలు గంగం సుజాత మాజీ ఎంపిపి,బండారు మనీల ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,మురికి సంధ్య రిటైర్డ్ టీచర్,బొద్దున అనసూద వైద్యురాలు,రాణి మహిళా మండలి సభ్యులు,మున్సిపల్ కార్మికులు సరోజన,రాజేశ్వరి,గడిపె రాజేశ్వరి,మాజీ కౌన్సిలర్ దండి లక్ష్మి,బొల్లి లక్ష్మి,మారుపాక సువార్త,వ్యాపార వెత్త సుజాత,వంట మనిషి సరళ,మహిళా సభ్యురాలు వజ్రవ్వ,మహిళా మండలి సభ్యురాలు ఎల్లవ్వలతో పాటు మరికొందరిని మాజీ ఆంధ్రప్రదేశ్ హౌజ్‌ఫేడ్ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తితో కలసి మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి తోట స్వరూప,పట్టణ అధ్యక్షురాలు దీపిక,ప్రధాన కార్యదర్శి శారద,హరిత,శ్వేత,మాధవి,స్వప్న,కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత,దొడ్డి శ్రీనివాస్,బంజేరుపల్లి ఎంపిటిసి బాణాల జయలక్ష్మి,నాయకులు సత్యనారాయణ,అక్కు శ్రీనివాస్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా ఆరోగ్య పథకాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపిపి

మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ

చిన్నకోడూరు, మార్చి 8, ప్రభాతవార్త :

మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ ఆరోగ్య పథకంను ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించుకోవడం సంతో షంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు మహిళ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రతి మంగళవారం ఆరోగ్య పథకం కింద 8 రకాల వైద్య సేవలు మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు అనా రోగ్య సమస్యలు ఉంటే వెంటనే చికిత్సలు చేయించుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయన్నారు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందుగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కామని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కామని ఉమేష్‌చంద్ర, రైతు సమన్వయ జిల్లా సభ్యులు వెంకటేశం, ఎంపిడిఓ శ్రీనివాస్, డాక్టర్ సరిత, సిహెచ్ఓ సూర్యప్రకాష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య సంక్షేమం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమం

-ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అల్లాదుర్గం, మార్చి8 ప్రభాతవార్త:

మహిళా ఆరోగ్య సంక్షేమం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకారం చుట్టిందని, మహిళలకు అనేక సమస్యలు ఉంటాయని, కానీ వాటిని అందరితో చెప్పుకోలేరని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మెరుగు పరచడం కోసం ఆరోగ్య మహిళ కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టిందని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం అల్లాదుర్గం మండల కేంద్రంలో ప్రహారీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రా న్ని పరిశీలించారు. రోజు ఆరోగ్య కేంద్రానికి చికిత్సల కోసం 80 మంది వరకు వస్తున్నారని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతున్నా యని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనం తరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తులసీరాం, ఎంపీడీవో విజయభాస్క రీరెడ్డి, ఎంపీవో సయ్యద్, టెలికాం అడ్వైజర్ కాశీనాథ్, డాక్టర్ అశ్విని, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్, ఎంపీటీసీ దశరథ్, సర్పంచులు రంజిత్, సోని శివరాం, బేతయ్య, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), మార్చి 8, ప్రభాతవార్త:

దుబ్బాక పట్టణంలో మున్సిపాల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కమిషనర్ పాతురి గణేష్ రెడ్డి అధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన తరువాత మహిళా వార్డు కౌన్సిలర్లను, మహిళా పారిశుద్య కార్మికులను, మహిళా ఉద్యోగులను శాలువాలు కప్పి సన్మానించారు. అలాగె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ పార్థ్ సారథి హాస్సేన్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళా ఎంపీటీసీలను, సర్పంచ్‌లను, మహిళా ఉద్యోగులను శాలు వాలు కప్పి సన్మానించారు. మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ జ్యోతికృష్ణ, ఎంపిడిఓ భాస్కర శర్మ, వైస్ ఛైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అక్బర్‌పేట భూంపల్లిలో..

మండల పరిధిలోని చిన్ననిజాంపేట గ్రామంలో మండల తహశీల్దార్ వీరేషం, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళ సర్పంచ్ శేర్ల రచన, అంగన్ వాడీ టిచర్లు, ఆశా వర్కర్లను శాలువతో సన్మానించారు. ఆర్ఐ భిక్షపతి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

పెద్దశంకరంపేట, మార్చి8 ప్రభాతవార్త:

ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ కేంద్రాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సంఘాలకు మంజూరైన వడ్డీ రాయితీల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లా డుతూ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఆరు ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ 8 రకాల వ్యాధులకు సంబంధించి మహిళలు ప్రత్యేక వైద్య సేవలు పొందవచ్చన్నారు. మహిళలకు ఆరోగ్య పట్ల అవగాహన కల్పించి వారిలో ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. అనంతరం నారాయణఖేడ్ ఎమ్మె ల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో 610 మహిళా సంఘాలకు 2 కోట్ల 20 లక్షల రూపాయల వడ్డీ రాయితీ మంజూరైందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆడబిడ్డల వివాహాలకు తల్లిదండ్రులపై భారం పడకుండా కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. జన్మించిన ప్రతి ఆడపిల్లకు కేసీఆర్ కిట్‌తో పాటు రూ.13 వేల ఆర్థిక సహాయం ఇస్తున్నా మని వివరించారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటారన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా కేంద్రాలను మహిళలు సద్వినియో

మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

గం చేసుకోవాలని సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆయా శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణ శివారులో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవిప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామారాజు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లు మురళీ పంతులు, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, తహశీల్దార్ చరణ్‌సింగ్, మండల పరి షత్ ఉపాధ్యక్షులు లక్ష్మీరమేష్, మండల వైద్యాధికారులు డాక్టర్ వికాస్, డాక్టర్ సారిక, పట్టణ సర్పంచి సత్యనారాయణ, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు, ఏపీఎం గోపాల్ తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా అనంత పద్మానాభ స్వామి కళ్యాణోత్సవం

పూజలు చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

-పట్టువస్త్రాలు అందజేసిన పాలక కమిటి చైర్మన్

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృశ్యం

పాపన్నపేట, మార్చి 8, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతిక, సాంప్రదాయాలకు జానపదుల జాతరలు అద్దంపడుతున్నాయని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొత్తపల్లి గ్రామంలో అనంత పద్మనాభ స్వామి జాతర మహోత్సవాలు కొనసాగుతున్న విషయం పాఠకులకు విదితమే. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఆలయం లోని స్వామి వారికి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరం గా వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ఏడుపాయల ఆల య కమిటి చైర్మన్ బాలాగౌడ్ పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్స వా లకు హాజరైన ఎమ్మెల్యేను గ్రామ సర్పంచ్ జగన్నాథం ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించారు. వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా స్వామి వారి కళ్యాణోత్సవం కనుల పండువగా కొనసాగింది. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో చేరు కుని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. కళ్యాణోత్సవం అనం తరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన డిజే సౌండ్‌కు అను గుణంగా మహిళలు నృత్యాలు చేస్తుండగా తాను సైతం అంటూ ఎమ్మెల్యే మహిళలతో కలిసి నృత్యం చేయడం ఆకట్టుకుంది. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు శ్రీనాథ్‌రావు, స్రవంతి శ్రీనివాస్, మల్లేశం, ఏడుపా యల ఆలయ ధర్మకర్తలు మనోహర్, మోహన్‌రావు, వెంకటేశం, పెంటయ్య, సాయిలు, యాదయ్య, కిషన్, నాయకులు గం గిరెడ్డి, సాయిరెడ్డి,రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధరణి మాడ్యూల్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 8,ప్రభాతవార్త:

ధరణి మాడ్యూల్స్‌లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ సంబందిత రెవెన్యూ అధికారులకు అదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్‌డిఓలు, తహసిల్దార్‌లతో సమావేశం నిర్వహించి ధరణి ఫైల్స్ పరిష్కారం,భూ సేకరణ భూసమీకరణ పురోగతి, జివో 59,తదితర ఆంశాలపై మండలం వారిగా సమీక్షించారు.59జివోకింద లబ్దిదారులు నిభంధనల మేరకు చెల్లించాల్సిన పూర్తి మొత్తాన్ని చెల్లించేలా చర్యలు చేపట్టాలని, పూర్తి మొత్తాన్ని చెల్లించిన వెంటనే ఇంటి స్థలం రిజిష్ట్రేషన్ చేయించి దస్తావేజులు అందించాలని కలెక్టర్ శరత్ అన్నారు. జివో 59 కింద 471మంది లబ్దిదారులకు గాను 212మంది పూర్తిగా చెల్లించారని వారికి దస్తావేజులు అందించడం జరిగిందని అన్నారు. పాక్షికంగా చెల్లించిన వారందరు పూర్తిగా చెల్లించి దస్తావేజులు పోందేలా చూడాలని కలెక్టర్ శరత్ సంబందిత అధికారులకు సూచించారు. వివిద పనులకు గాను కావలసిన చేసేకరణను,భే సమీకరణను వేగవంతంగా పూర్తి చేయా లని అన్నారు. గతంలో ఇండ్ల కోసం భూమీ సేకరించి కెటాయించకుండా ఉన్న భూ వివ రాలను అందించాలని తహసిల్దార్లను ఆదేశించారు.ఈసదర్భంగా రెవెన్యూ అసోసియోషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో కలెక్టర్ పోల్గోని ఉద్యోగినులకు హహిళా దినోత్సవ శుభకాంక్షలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శరత్

రుణ లక్ష్యాలను చేరుకోవాలి

బ్యాంకర్లు రునాల లక్ష్యాలను చేరుకోవాలని వివిద పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు రుణాలను త్వరగా మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూంచారు.బుదవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా సమ న్వయ సంప్రదింపుల కమిటి (డిసిస,డిఎల్ఆర్సి) సమావేశం జరిగింది. వివిద శాఖల ద్వారా అమలవుతున్న పథకాలలో మూనిట్లు గ్రౌండిం గ్ లక్ష్యాల పురోగతిప సమీక్షించారు. 15రోజుల్లోగా రుణ లక్ష్యాల ను పూర్తి చేయాలని సంబందిత అధికారులు, బ్యాంకర్లకు సూచించారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,వివిద శాఖల అధికారులు పాల్గోన్నారు.

ఆరోగ్య మహిళా పథకం ప్రతి ఇంటికి సౌభాగ్యం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

పటాన్‌చెరు, మార్చి8 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా పథకం ప్రతి కుటుం బానికి సౌభాగ్యం లాంటిదని, సకాలంలో వైద్య సేవలను వినియో గించుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీ షన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ పథకాన్ని బుధవారం శివ్వంపే టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారం భించారు. ఈ కార్యక్ర మానికి శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన వహించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబా టులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని ఆదేశిం చారు. ముఖ్య మంత్రితో పాటు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు వైద్య రంగంపై ప్రతి రోజు సమీక్షిస్తున్నారని గుర్తు చేశారు. శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సమయంలో కూడా వైద్య సిబ్బంది ఉండేవి ధంగా మంత్రితో మాట్లాడి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ఆసుప త్రిలో నెలకొన్ని సమస్యల పరిష్కారానికి గాను త్వరలో చర్యలు మొదలు పెడతా మని హామీ ఇచ్చారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు అనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రమంతటా ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఉచితంగా ఆపరేషన్లు, అవసరమయ్యే మందులు ప్రభుత్వమే అందిస్తుందన్నా రు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి విజయ నిర్మల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రా మిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ రవి నాయక్, తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీవో ఎం. తిరుపతిరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ సాయి సౌమ్య, సంధ్య, సర్పంచులు శ్రీనివాస్‌గౌడ్, స్వరాజ్యలక్ష్మి శ్రీని వాస్, ఎంపీటీసీ సభ్యులు దశరథ, గోవింద్ నాయక్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు వీరేశం, బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాస్‌గౌడ్, నాయకులు యా దాగౌడ్, మర్రి మహేందర్‌రెడ్డి, కల్లూరి వెంకటేష్, కల్లూరి రాజు, భీమనపల్లి మురళి, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కృష్ణారావు తిదితరులు ఉన్నారు.

ఝరాసంగం పిహెచ్‌సిలో ఆరోగ్య మహిళా ప్రారంభం

-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

ఝరాసంగం, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం, ఇంటికి సౌభాగ్యంగా గుర్తించిన ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభించారని ఆనందం వ్యక్తం చేశారు. మహిళల సంక్షేమ కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బొగ్గుల సంగమేశ్వర్, రజినీ ప్రియ, సంతోష్‌పాటిల్, విజేందర్‌రెడ్డి, రాజు, మాణయ్య, ఐజా జ్ బాబా, గౌసోద్దిన్, పండరినాథ్, నర్సింలు, వెంకట్‌రెడ్డి, ఇజ్రా యిల్ బాబి, రవికుమార్, శివరాజ్, మూస పటేల్, సిద్ద న్నపాటిల్, రమే

మహిళలను శాలువాలతో సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహ బంధు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, రేషన్ డీలర్లు, వృద్ధాశ్రమ నిర్వాహకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుచ్చేష్‌యాదవ్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుచ్చేష్‌యాదవ్, జైపాల్, నర్సింహ్మారెడ్డి, శ్రీకాంత్, హరిగుప్త, అనిల్‌కుమార్, సుధాకర్, ఆనంద్‌కుమార్. రజినీ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రామాయంపేటలో మహిళా కార్మికులకు...

మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న దృశ్యం

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ చేతులమీదుగా కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్‌లో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యపు, పరిశుభ్రత కిట్స్, క్వాలిటీ మాస్కులు పంపిణీ చేశారు. అంతేకాకుండా మహిళా కార్మికులను శాలుతాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తమ మున్సిపల్ మహిళా సిబ్బందిని సత్కరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మెన్ లయన్ ఏలేటి రాజశేఖర రెడ్డి, కౌన్సిలర్‌లు దేమే యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, నాయకులు చింతల యాదగిరి, చంద్రపు కొండలరెడ్డి, దేవుని రాజు, దామోదర్ రావు, సతీష్‌రావు, లక్ష్మీనర్సయ్య, కూర్మాచలం సత్యనారాయణాచార్యులు, రాములు, గెల్లు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల చిన్నచూపు చూస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

మాట్లాడుతూ మురళీయాదవ్

నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూస్తుందని బిజెపి నేత, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అత్యాచారాలు, అఘయిత్యాలు, చైన్‌స్నాచింగ్ జరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. షీటీమ్‌ను ఏర్పాటు చేసినా మహిళల పట్ల దాడులు ఆత్యాచారాలు ఆగడం లేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు, ఆశ వర్కర్‌లకు వేతనాలు పెంచక వెట్టి చాకిరి చేయించకుంటుందని మండిపడ్డారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మురళీయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సఫాయి మహిళా కార్మికులకు సన్మానం...

సఫాయి కార్మికులకు సన్మానం చేస్తున్న దృశ్యం

నిజాంపేట, మార్చి 8, ప్రభాతవార్త : శ్రామిక మహిళల శ్రమను గుర్తించడమే అంతర్జాతీయ మహిళ దినోత్సవానికి సార్థకత లభిస్తుందని డాక్టర్ ఉష సీతాలక్ష్మి అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో నిజాంపేటలోని మార్కెట్ యార్డ్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళ సపాయి కార్మికులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ ఉషా సీతాలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు భద్రత కరువైందన్నారు. పిల్లలు కనే యంత్రాలకు కాదని సమాజంలో చాటలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, నస్కర్ సర్పంచ్ కవిత, నిజాంపేట యంపిటిసి లహరి క్రిష్ణా రెడ్డి, ఏవోలు శ్రీలత, కావేరి, సఫాయి కార్మిక సంఘం నేత, ఆయా గ్రామాల మండల సమైక్య సభ్యులు, మహిళలు, పారిశుధ్య కార్మికులు, తంబలి రమేష్, చంద్రం, ప్రశాంత్, భీమ్‌సేఫ్ నాయకులు నాంపల్లి పాల్గొన్నారు.

పంట పాలాలను పరిశీలించిన ఎవో

నిజాంపేట, మార్చి 8, ప్రభాతవార్త : మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం పలువురు రైతుల వరిపంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సతీష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో అగ్గితెగులు ఉధృతి అధికంగా ఉందని దీని నివారణకు ఒక ఎకరానికి ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు లేదా ఐసోప్రోథయోలిన్ 350 మిల్లీలీటర్లు పిచికారి చేయడం ద్వారా గాని, యూరియా వేయడం తగ్గించడం వలన ఈ తెగులు ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. అలాగే ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశలో ఉంది కావున మొగిపురుగు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున దీని ఎకరాకి కార్బాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 మిల్లీ లీటర్లు పిచికారి చేసుకోవాలని రైతు సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌కుమార్, ఏఈవో శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వెల్దుర్తి, మార్చి 8 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా నోత్సవాన్ని స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకల దృశ్యం

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త: మహిళల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీఠ వేసిందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద వారికి లక్ష 16 వేల ఇవ్వడం జరుతుతుందని తెలిపారు. అంతేగాక కెసిఆర్ కిట్టు, మాతాశిశు ఆరోగ్యం కోసం పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు వడ్డీలేని రుణాలుఇవ్వడం జరుగుతుందని చెప్పారు. నర్సాపూర్ నియోజకవర్గానికి సుమారు 11 కోట్ల 92 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటున్నార న్నారు. అంతేగాక గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం, కెసిఆర్ కిట్టు, ఆడపిల్ల పుడితే రూ. 13 వేలు, మగపిల్లవాడు పుడితే రూ.12 వేలు ఇస్తున్నట్లు తెలిపారు.అనంతరం వారు వడ్డిలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రలేబర్ వెల్ఫేర్‌బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, ఎంపిపిలు నర్సాపూర్ వెంకటనర్సింగరావు, శివ్వంపేట హరికృష్ణ, వివిధ మండలాల ఎంపిపిలు, జడ్‌పిటిసి బాబ్యనాయక్, సిడిపిఒ హేమాబార్గవి,ఎపిఎం గౌరిశంకర్, మహిళా సమాఖ్య గ్రూపు సభ్యులు, డాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసమే ఆరోగ్య కేంద్రాలు : ఎమ్మెల్యే

ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మదన్‌రెడ్డి

వెల్దుర్తి, మార్చి 8 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళా డాక్టర్ల చేత మహిళలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. చికిత్సల అనంతరం తీవ్రమైన సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం మెదక్‌కు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ మొహమాటం లేకుండా తమ సమస్యను డాక్టర్లకు తెలపాలని, అప్పుడే వారికి మెరుగైన చికిత్స అందుతుందన్నారు. డాక్టర్లు అందజేసిన మందులను విధిగా వాడాలన్నారు. అలాగే మహిళల కోసం నర్సాపూర్ నియోజకర్గంలో వడ్డీ రాయితీ చెక్కులను అందజేస్తామన్నారు.

అనంతరం ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డీఎస్‌వో శ్రీనివాస్, స్థానిక ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్‌పీటీసీ రమేష్‌గౌడ్, డీసీసీబీ చైర్మన్ అనంతరెడ్డి, కొడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, స్థానిక సర్పంచి ఆముద భాగ్యమ్మ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు శేఖర్, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, డాక్టర్ శిరీష, బీఆర్ఎస్ నాయకులు రాములు, రమేష్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ దినోత్సవ ముగింపు వేడుకలు

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 8, ప్రభాతవార్త : వివేకానంద విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనతో పాటు మూఢనమ్మకాలను రూపుమాపేందుకు తీసుకోవాల్సిన చర్యలు,ప్రకృతిని కాపాడుకునేందుకు, పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఇచ్చిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. రామ్‌కుమార్, రవీందర్, సైన్స్ ఉపాధ్యాయులు రాంప్రసాద్, సతీష్, అరుణాదేవి, హర్షతో పాటు ఇతల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 8, ప్రభాతవార్త : పట్టణంలోని 1వ వార్డులో బుధవారం అంగన్వాడీ సెంటర్ 12లో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్ నాయకత్వంలో సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం(డీసీపీయూ), మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ మెదక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎలాంటి కూలి పనులకు పంపించకుండా పాఠశాలల్లో చేర్పించాలని, అలాగే బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా 18 సంవత్సరాల లోపు బాల, బాలికల కోసం ఈ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ పూర్తి స్థాయిలో కృషి చేస్తామని కమిటీ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జ్యోతితో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిన్నశంకరంపేట,మార్చి 8, ప్రభాతవార్త: విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను భోదించారు. బుధవారం మండల పరిధి చందంపేటలో జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.డీఈవోగా నితిన్,ప్రధానోపాధ్యాయులుగా శిల్ప, ఉపాధ్యాయులుగా శ్యామల, కీర్తన, నికిత,వెన్నల, భవాని, స్రవంతి, నందిని, మనోహర్, రంజిత్, కార్తిక్, కృష్ణా, సందీప్, యాదగిరి, రాము, కుమార్‌లు వ్యవహరించగా, పరిశీలకులుగా ఉపాధ్యాయులు అనిత, సురేఖ, లక్ష్మీ, శ్రీనివాస్ వ్యవహరించారు.

నవాబుపేట ఫాజిల్ గుట్టపై ఘనంగా ఉర్సు ఉత్సవాలు

శివ్వంపేట, మార్చి8 ప్రభాతవార్త: శివ్వంపేట మండలం నవాబుపేట ఫాజిల్ నగర్ గుట్టపై 36వ ఖాజా మహమ్మద్ ఫాజిల్ అబ్దుల్ చిస్తీ సిద్ధిపేట వారి ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మహోత్సవాలు శ్రీ సద్గురు అల్‌హౌజ్ హఫ్రజత్ ఖ్వాజా మహమ్మద్ హకీం చరీఫ్ చిస్తీ ఆధ్వర్యంలో ఈ ఉర్సు ఉత్సవాలు మొదలయ్యాయి. బుధవారం ఉదయం దీపాలంకరణ ఉత్సవం, రాత్రి కవ్వాలి భజన కార్యక్రమం జరిగింది. 9వ తేదీన ఉదయం తఖ్మే కురాన్, తదుపరి కవ్వాలి అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని, శుభకృత్ నామ సంవత్సరం కావడంతో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వస్తున్న భక్తులతకూ మహమ్మద్ లతీఫ్ చిస్తీ అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నారు. మొదటి రోజు సమాధి పవిత్ర స్నానం, జెండా గంధం ఊరేగింపుతో పాటు కవ్వాలి నిర్వహించడం జరిగింది.

సిఎం సహాయనిధి పేదలకు వరం

కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండలంలోని లకుడారం మదిర కాకులగడ్డకు చెందిన శివకుమార్‌కు రూ॥ 20 వేల చెక్కును అందించారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్న వారిని ఆర్థికంగా అదుకోవడాఇనకి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిరుపేదల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఇష్టపడి చదివితేనే భవిష్యత్తు : ఎంఇవో యాదగిరి

చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త: విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితేనే బవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధి భాగీర్తిపల్లిలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బెస్ట్ రన్నర్ స్వచ్ఛంధ సంస్థ సౌజన్యంతో టీవి, సౌండ్ సిస్టమ్‌ను భారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజుతో కలిసి అందించారు. విద్యార్థులు పాఠాలను శ్రద్దగా వినాలని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ముందు ముందు మరిన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, సర్పంచి దయానంద్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, నాయకులు దుర్గపతి, శ్రీనివాస్, నరేష్, రాజు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీమా ప్రతి కుటుంబానికి ధీమా

ములుగు, మార్చి 8 (ప్రభాతవార్త): గ్రామాల్లో ప్రజలంతా ప్రతి ఒక్కరూ బీమా చేయించుకుంటే వారి కుటుంబానికి ధీమా ఉంటుందని తునికిబొల్లారం ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్ దుంబాల సుదర్శన్‌రెడ్డి అన్నారు. ములుగు మండలం సింగన్నగూడ గ్రామానికి చెందిన కంచనపల్లి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో అతను మంజీర గ్రామీణ వికాస్ బ్యాంకులో ప్రధానమంత్రి యోజన బీమా పథకం చేసుకున్నాడు. అతను అనారోగ్యంతో మృతిచెందడంతో బుధవారం గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి బాలకృష్ణ ఆధ్వర్యంలో అతని భార్య అనితకు రూ.2 లక్షల బీమా చెక్కు సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి బ్యాంకు మేనేజర్ సుదర్శన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, నర్సింలు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మహిళాలు అన్ని రంగాల్లో ముందుండాలి : మాధురి

కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త : ఎక్కడైతె స్త్రీలు గౌరవించబడతారో అక్కడ లక్ష్మిదేవి ఉంటుంతందని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి అన్నారు. బుధవారం రవీంద్రనగర్‌లో అంతర్జాతీయ ప్రపంచ మహిళ దినోత్సవం రోజు వెలుగు గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో సర్పంచు వాసరి లింగరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీ ఒక శక్తి స్వరూపం అన్నారు. ఆడ పిల్లలను మగ పిల్లలు చిన్న చూపు చూడకుండా స్త్రీలను గౌరవించడం తల్లిదండ్రులే శ్రద్దతీసుకొని నేర్పించలన్నారు. ఇంట్లోనుండే క్రమశిక్షణ మొదలు కావాలని ఆమె అకాంక్షించారు. స్త్రీలకు చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. పిల్లలు వ్యసనాలకు గురి కాకుండా వారిపై ఒ కన్నేసి ఉంచాలని కోరారు. అనంతరం అంగన్‌వాడి, ఆశా, ఐకెపి, మహిళ సంఘాల సభ్యులను సర్పంచు వాసరి లింగరావు వాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద కొమురయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, మహిళ సంఘాల సభ్యులు, ఐకెపి సిసిలు, ఎంబికెలు, సిబ్బంది, ఎఎన్ఎం నాగమణి, అంగన్‌వాడి టిచర్లు తదితరులు పాల్గొన్నారు.



మహిళ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఆస్పత్రిలో 'ఆరోగ్య మహిళ' ప్రారంభం

మెదక్, మార్చి 8 ప్రభాతవార్త:

ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి , చిత్రంలో కలెక్టర్ రాజర్షిషా

మహిళలకు ఆరోగ్యంపట్ల అవగాహనఉంటే ఇల్లు, సమాజం, రాష్ట్రం, దేశం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శాభాకాంక్షలు తెలిపారు. మహిళలకు సౌభాగ్యం అనే నినాదంతో మహిళల కోసం బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యంగా భావిస్తామని, ఎంత సంపాదించినా, విజ్ఞానాన్ని కూడ బెట్టినా పిల్లలకు ఇచ్చే ఆరోగ్యం సరిగా లేకపోతే ప్రతి ఒక్కరి ఆర్థిక స్థోమత కోల్పోతుందన్నారు. మహిళలు, గర్భిణీలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా దీనిలో 53 రకాల పరీక్షలు చేసే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు అనారోగ్య సమస్యలు ఉంటే వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ కార్యక్రమం మంచి అవకాశం అన్నారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగాపుడితే ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం ఇంత మంచి కార్యక్రమాలు చేపట్టిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో ఎమ్మెల్యే పద్మాదేవందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్లను, నర్సులను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేష్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చందు నాయక్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, నర్వ లక్ష్మీనారాయణగౌడ్, కిషోర్, వసంత్‌రాజ్, కో ఆప్షన్ సభ్యులు పి.కిరణ్, సయ్యద్ ఉమర్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ పురం వెంకటనారాయణ, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, శివరామకృష్ణ, శంకర్, సాంసన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజాపూర్‌లో విచారణ చేస్తున్న తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుపై డీఎస్పీ విచారణ

చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త: కులం పేరుతో దూషించినందుకు ఒ వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు అయినట్లు తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధి ఖాజాపూర్ గ్రామంలో వికారాబాద్ జిల్లా కు చెందిన ఎరుకల యాదయ్య కొంతకాలంగా హిందుస్తాన్ పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన శ్యామయ్య కొన్ని రోజులుగా కులం పేరుతో దూషిస్తున్నాడని ఈ క్రమంలో సోమవారం మళ్లి పెట్రోల్ బంకు వద్దకు వచ్చి వాహనంలో వందరుపాయల పెట్రోల్ పోసుకోని డబ్బులు ఇవ్వకుండా వెళ్తుండగా యాదయ్య అతనిని డబ్బులు ఇవ్వమని అడుగగా,డబ్బులు ఇవ్వనని,ఎం చేస్తావో చేసుకో అని కులం పేరుతో దూషించాడు. ఈ విషయమై చిన్నశంకరంపేట ఎస్ఐ సుభాష్‌గౌడ్‌కు ఫిర్యాదు చేయగా, తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి గ్రామంలో విచారణ చేపట్టారు. విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

చత్రపతి శివాజీ విగ్రహానికి రూ.25 వేల విరాళం

శివ్వంపేట, మార్చి 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామంలో నిర్మించతలపెట్టిన ఛత్రపతి శివాజీమహారాజ్ విగ్రహం ప్రతిష్ట నిమిత్తం మాజీ సర్పంచి పులి మామిడి స్రవంతి నవీన్‌గుప్త తన వంతు విరాళంగా 25 వేల రూపాయలను బుధవారం నిర్వాహకులకు అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్రవంతి నవీన్‌గుప్త సహకారం మరువలేనిదని వారు అభిప్రాయపడ్డారు. ఆయనకు ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. యువజన సంఘాలు నిర్వహించే కార్యక్రమాలకు గాను, పేదలకు చేసే సేవా కార్యక్రమాలకు గాను తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్రవంతి నవీన్‌గుప్త స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగం విజయ వెంకటేష్, వారాల గణేష్, కె. రవీందర్‌గౌడ్, వర్రె శ్రీనివాస్, కాముని నాగేష్, కె. శివప్రసాద్‌గౌడ్, కొంతాన్‌పల్లి అరుణ్, అభి, వర్రె కార్తీక్, లష్కరి నర్సింలు, వజ్జ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

శివ్వంపేట, మార్చి 8 ప్రభాతవార్త: శివ్వంపేట మండలంలో బుధవారం పర్యటించిన జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, జెడ్‌పీటీసీ

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

కోహెడ, మార్చి 8, ప్రభాతవార్త : కరీంనగర్ పట్టణంలో ఈనెల 9న కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య పిలుపునిచ్చారు. కోహెడ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్, బీమ్‌రెడ్డి తిరుపతిరెడ్డి, బండేల బాలకిషన్, చింతకింద శంకర్, దూలం శ్రీనివాస్‌గౌడ్, నంగునూరి శ్రీనివాస్, అంజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వం విఫలం

మహిళ కార్మికులను సన్మానిస్తున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు

సిద్దిపేట రూరల్, మార్చి 8, ప్రభాతవార్త : మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో బిఆర్ఎస్ సర్కారు విఫలమవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య మహిళ కార్మికులను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల పై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మహిళలకు సముచిత స్థానం దక్కలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు చాల గొప్పవన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అతీక్, మధు, గయాజుద్దీన్, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థినిలు సావిత్రిబాయిపూలే వారసత్వాన్ని పుణికిపుచ్చుకోవాలి

-తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్

వర్ధల్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న కవయిత్రులు, ప్రముఖులు

వర్ధల్, మార్చి 8 (ప్రభాతవార్త): నేటితరం విద్యార్థినిలు సావిత్రిబాయి పూలే వారసత్వాన్ని పుణికిపుచ్చుకోవాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వర్ధల్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ డిగ్రీ మహిళా కళాశాలలో కవయిత్రుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జూలూరి గౌరిశంకర్ మాట్లాడుతూ విద్యార్థినిలు చైతన్యంతో మెలగి తర్వాత తరానికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్యభట్టు మాట్లాడుతూ స్త్రీలు తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, కూతురుగా బాధ్యతలు నిర్వహిస్తూనే అన్ని రంగాలలో ముందుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓ ప్రభాకర్‌రావు, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.గోవిందరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

సర్పంచ్ మాధవి

ములుగు, మార్చి 8 (ప్రభాతవార్త): గ్రామాల్లో ఉన్న మహిళలు అందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ బట్టు మాధవి అన్నారు. బుధవారం మండలకేంద్రమైన ములుగు ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బట్టు మాధవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దీప్తి, మల్లేశం, రమ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

-జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి

హుస్నాబాద్, మార్చి 8, ప్రభాతవార్త : మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని సిద్దిపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ రన్నర్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో మహిళలు, బాలురు, బాలికలకు వేర్వేరుగా 5కె రన్ నిర్వహించారు. అనంతనం ఏర్పాటు చేసిన సమావేశానికి రన్నర్స్ అసోసియోషన్ అధ్యక్షుడు ఆకుల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి హాజరై మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్నతో కలసి మాట్లాడుతూ ప్రతీ రోజు ఉదయం వాకింగ్, రన్నింగ్ చేసినట్లయితే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,సీఐ ఎర్రల కిరణ్,ఎస్ఐ తోట మహేష్,మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,రన్నర్స్ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి రమేస్, ఉపాధ్యక్షుడు బొడుమల్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులను సన్మానించిన జడ్పిచైర్‌పర్సన్...

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుదవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకావత్ మానససుభాష్ నేతృత్వంలో మండలంలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ మహిళా కార్యదర్శులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి హాజరై మహిళా కార్యదర్శులను శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కుమారస్వామి,ఎంపివో సత్యనారాయణ,బంజేరుపల్లి ఎంపిటిసి బణాల జయలక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్యదర్శిని సన్మానిస్తున్న ఎంపిపి,జడ్పి వైస్ చైర్మెన్

సాదాసీదగా మండల సర్వసభ్య సమావేశం

రాయపోల్,మార్చి 8 ప్రభాతవార్త :

రాష్ట్రం సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్ అధ్యక్షతన, ఎంపీడీవో మునయ్య ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు రాయపోల్ ఎంపీటీసీ ఇటీవల మృతి చెందగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సమావేశంలో అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కొండపోచమ్మ సాగర్ నుండి రామాయంపేట వరకు వెళ్లే కెనాల్‌కు రాయపోల్ మండల పరిధిలోని గ్రామాల నుండి కెనాల్‌కు రైతులు భూములు కోల్పోయారని, రాయపోల్ మండల పరిధిలోని గ్రామాలలో వరి పంట చెతికొచ్చే సమయానికి నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే రామాయంపేటకు వెళ్లే కెనాల్ నుండి రాయపోల్ మండల పరిధిలోని గ్రామాలకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాయపోల్ సర్పంచ్ మౌనికరాజిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని, ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని సమావేశంలో ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగ లేదని, అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుజరాత్ రాష్ట్రం ఆదర్శంగా ఉండేదని, కాని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు పర్యటించి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి మెచ్చుకుంటున్నారని అన్నారు. హరీష్‌రావు ఆర్థిక, ఆరోగ్యశాఖమంత్రి అయిన తరువాత ఆరోగ్యశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలను ఆరోగ్యపరంగా మరింత శక్తివంతంగా తయారు చేసేందుకు మరో కొత్త పథకం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ప్రభుత్వ ఆస్పత్రులలో డయాలసిస్‌సేవలు అందుబాటులోకి తెచ్చారన్నారు. రాయపోల్ మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ సమావేశానికి కొన్ని శాఖల అధికారులు గైరాజరు కావడంతో ప్రజాప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా మహిళ ప్రజాప్రతినిధులను, మహిళ అధికారులను శాలువతో ఘనంగా వారు సన్మానించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

విద్యార్థినిలకు బహుమతులు అందజేస్తున్న సిపి శ్వేతారెడ్డి

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

-సిద్దిపేట జిల్లా సిపి శ్వేతారెడ్డి

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త): సమాజంలో పురుషులతో పాటు మహిళలు సమానంగా రాణించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ, భరోసా షీటీమ్స్ సంయుక్తంగా గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మహతి ఆడిటోరియంలో విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి శ్వేతారెడ్డి మాట్లాడుతూ మహిళలకు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీలేదని, పురుషులతో సమానంగా మహిళలు రాణించాలన్నారు. అలాగే షీటీమ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జడ్జి స్వాతిరెడ్డి, గజ్వేల్ ఏసిపి మడత రమేష్, మహేందర్‌రెడ్డి, సిఐలు వీరప్రసాద్, వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వకుంటే జలసమాధి కావడానికైనా సిద్ధం

-పరిహారం చెల్లించే వరకు ఊరు వొదిలేది లేదు

నిరసన వ్యక్తం చేస్తున్న నిర్వాసిత మహిళలు

హుస్నాబాద్, మార్చి 8,ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టులో నిర్వాసితులమైన తమకు రావాల్సిన పరిహారం ఇచ్చే వరకు ఊరును వొదిలిపెట్టేది లేదని, అవసరమైతే జల సమాధి కావడానికైనా సిద్దంగా ఉన్నామని గుడాటిపల్లి నిర్వాసితులైన వివాహితలు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాజెక్టు కట్ట వద్ద మోకాళ్ళపై నిల్చుని వినూత్నంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ,మగ సమానమని చెప్పే ప్రభుత్వం నేడు తమను చిన్న చూపు చూసి ఈ విధంగా మోకాళ్ళపై నిల్చుని అడుక్కునే పిరిస్థితి తీసుకొచ్చిందని వాపోయారు.తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గత నాలుగైదు నెలలుగా నిరసనలు తెలుపుతున్నా పట్టించుకునే నాదుడే లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు న్యాయంగా రావాల్సిన పరిహారం అడిగితే తమను చిన్నచూపు చూస్తున్నారన్నారు.తాము ఏం పాపం చేశామని గ్రామంలో పోలీస్ బలగాల మధ్య బందించి హింస పెడుతున్నారని ,తమకు పరిహారాలు చెల్లించే వరకు ఊరును,కట్టను వొదలమని,ప్రాణ త్యాగానికైనా వెనకాడమని హెచ్చరించారు.

అప్పనపల్లిలో ఘనంగా మహాంకాళి అమ్మవారి 4వ వార్షికోత్సం

దుబ్బాక, మార్చి 8, ప్రభాతవార్త:మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహాంకాళి దేవాలయ నాలుగో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 6న ప్రారంభమైన వేడుకలు నేటి వరకు కొనసాగుతాయని, అమ్మవారికి బోనాలు, పట్నాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని రెడ్డి సంఘం అధ్యక్షుడు చిలుకోటి యాదవరెడ్డి, తాళం హనుమంతరెడ్డి, పర్స కనకారెడ్డి, దమ్మ బాపురెడ్డి, కొండి సత్తి రెడ్డి, చర్లపల్లి బాల్ రెడ్డి, చిలుకోటి రవీందర్ రెడ్డి తెలిపారు. గూడ రాజి రెడ్డి, కొండి తిరుపతి రెడ్డిల సహకారంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారుగా 2వేల మందికి పైగా భక్తులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు చిల్కోటి రాజిరెడ్డి, చిల్కోటి రామ్‌రెడ్డి, రమేష్ రెడ్డి, చిన్న రాజిరెడ్డి,తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

మహిళా సాధికారత కోసం అందరూ కట్టుబడి ఉండాలి

మర్కుక్, మార్చి 8 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అసామాన్య మహిళా విభాగానికి చెందిన సర్పంచ్ లక్ష్మి రాములుగౌడ్, పంచాయతీ కార్యదర్శి నీలిమ, పాఠశాల ఉపాధ్యాయులు నవీన, సరిత, హసీనా, కృష్ణవేణి, మౌనిక, అంగన్‌వాడీ టీచర్ వసంత, మధ్యాహ్న భోజన కార్మికులు, మహిళా వార్డు సభ్యులు యశోద, వద్మ, గ్రామ మహిళా రెవెన్యూ అసిస్టెంట్ శిరోమణులను స్థానిక సర్పంచ్ లక్ష్మి రాములుగౌడ్, ఎంపిటిసి నరేందర్, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది,యువకులు సన్మానించి మహిళా సాధికార విలువ ప్రతీ ఒక్క మనిషి గుర్తించి గౌరవం ఇవ్వాలని అన్నారు.

మహిళల సంక్షేమానికి రోటరీక్లబ్ కృషి

తానేదార్‌పల్లిలో కేక్ కటౌచేస్తున్న మహిళలు

ములుగు, మార్చి 8 (ప్రభాతవార్త): మహిళల సంక్షేమమే ధ్యేయంగా రోటరీ క్లబ్ కృషి చేస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాపురెడ్డి అన్నారు. బుధవారం తానేదార్‌పల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కేక్ కటౌచేయించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాపురెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదూరి భూపాల్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ కరుణాకర్‌రెడ్డి, గ్రామ వికాస్ యోజన చైర్మన్ చంటి, క్లబ్ కోశాధికారి నరసింహారెడ్డి, పూర్వ అధ్యక్షులు నరసింహారెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హుస్నాబాద్‌టౌన్, మార్చి 8,ప్రభాతవార్త : మండలంలోని పండిల్ల గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణం కొరకు బుధవారం రోజున అదే గ్రామానికి చెందిన బండి అవర్ణసంపత్‌లు తమ తాతమ్మల జ్ఞాపకార్థం రూ పది వేల నూట పదహారు రూపాయలు అందజేసినట్లు సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు.ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పెద్దపీట

ములుగు, మార్చి 8 (ప్రభాతవార్త): మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సిఎం కెసిఆర్ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగులో ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, బస్వాపూర్ సర్పంచ్ చెలిమల ఎల్లమ్మ, ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అక్షితరెడ్డిలను రాష్ట్ర బిఆర్ఎస్ యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌తో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, కొన్యాల బాలిరెడ్డి పాల్గొన్నారు.



ములుగులో మహిళలను సన్మానిస్తున్న ఏఎంసి చైర్మన్ జహంగీర్

డిపో ఎత్తివేతకు కుట్ర చేస్తే సహించేది లేదు

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్

హుస్నాబాద్, మార్చి 8,ప్రభాతవార్త

హుస్నాబాద్ బస్ డిపో ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తే మూస్తూ ఊరుకోబోమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్ హెచ్చరించారు.బుధవారం రోజున హుస్నాబాద్ బస్ డిపో నుండి కరీంనగర్‌కు తరలిస్తున్న ఆర్టిసి బస్సులను అఖిలపక్ష నాయకులతో కలసి అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నూతన బస్సులను ప్రారంభించిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ గత కొద్ది రోజుల క్రితం హుస్నాబాద్ బస్‌డిపోకు రెండు నూతన లగ్జరీ బస్సులు ప్రారంభించిన నేపథ్యంలో డిపో ఎత్తివేసేది లేదని,అఖిలపక్షాల అనవసరంగా రాద్దాంతం చేస్తున్నారని విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెల్లగానే నూతన బస్సులతో పాటు డిపోకు మేనేజరును

బస్సును అడ్డుకున్న నాయకులు

సైతం నియమించారన్నారని గొప్పలు చెప్పుకున్నారని గుర్తుచేశారు. మరి మంత్రి హరీష్‌రావు హుస్నాబాద్‌కు నూతన బస్సులు పంపిస్తే ప్రస్తుతం అధికారులు ఇక్కడి డిపో నుండి కరీంనగర్ డిపోకు బస్సులను ఎందుకు పంపిస్తున్నారని ప్రశ్నించారు. రెండు రోజుల క్రితమే డిపో నుండి పంపించేందుకు సిద్దమైన బస్సులను అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆపామని,అయినా అధికారులు వినకుండా దొంగ దారిన బస్సులను తరలించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా,డిపో లాభాల బాటలోకి రావాలన్నా ఇక్కడి బస్సులను ఇతర డిపోలకు తరలించకుండా మరిన్ని బస్సులను కేటాయించడంతో పాటు హుస్నాబాద్ నుండి సిద్దిపేట, వరంగల్, యాదగిరిగుట్ట,గోదావరిఖనిలతో పాటు లాభాలు వచ్చే రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.అనంతరం అడ్డుకున్న బస్సును తిరిగి డిపోలోకి పంపించారు.బస్సులు అడ్డగించిన వారిలో అఖిల పక్ష నాయకులు దొడ్డి శ్రీనివాస్, ఎండి హసన్,అయిలేని సంజీవరెడ్డి, మాల్లారెడ్డి, గూడ పద్మ, గూళ్ల శోభ పాల్గొన్నారు.

వర్ధంతి సభలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నేటి పాలకుల విధానాలపై పోరాటం చేద్దాం

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

చేర్యాల, మార్చి 8, ప్రభాతవార్త : కార్మిక వర్గ నాయకుడు రాళ్లబండి వెంకటేష్ స్ఫూర్తితో నేటి పాలకుల విధానాలపై పోరాటంచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాల సీపీఎం పట్టణ మాజీకార్యదర్శి అమరవీరుడు, కార్మికవర్గ నాయకులు రాళ్లబండి వెంకటేశం 9వ వర్ధంతిని బుధవారం చేర్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా చేర్యాల ప్రాంతంలో జరిగిన పోరాటంలో వెంకటేష్ సేవలు మరవలేనివన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి కళావతి, బండకింది అరుణ్, రాళ్లబండి నాగరాజు, పాలోజు శ్రీహరి, అముదాల నర్సి రెడ్డి, రాళ్లబండి భాస్కర్, ముస్తాల ప్రభాకర్, బొంగొని భాస్కర్, సత్యనారాయణ, నూరుబి, అస్గర్, రమ, చందు, మల్లేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సాధికారతే ప్రభుత్వం : మాదాసు శ్రీనివాస్

మహిళలను మెమొంటో అందజేస్తున్న ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త): మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు వెళ్తూ వారి సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా రైతులతో కేక్ కటౌచేయించి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ అభివృద్ధిలో ఇల్లాలిగా స్త్రీ పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, సిఎం కెసిఆర్ మహిళలకు అండగా ఉండి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లాంటి పథకాలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, వివిధ మండలాల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్‌వెస్లీ, నాయకులు భీమప్ప, శివకుమార్, దేవేందర్, మధుసూదన్‌రెడ్డి, బాల్‌చంద్రం తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులు, అభివృద్ధి దేశానికి కొలమానం

-ఎంఈఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బెల్లి శ్యామల

సమావేశంలో మాట్లాడుతున్న బెల్లి శ్యామల

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త): మహిళల హక్కులు, అభివృద్ధి దేశానికి కొలమానం అని ఎంఈఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బెల్లి శ్యామల పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాశంలో సగం అన్నిట్లో సగం అనే నినాదం అలంకరణకే మిగిలిపోయిందని, మహిళల హక్కులు అన్ని వర్గాల మహిళలకు ఒకేలా లేవన్నారు. దేశంలో బ్రాహ్మణ అమ్మాయికి దేశ రాజధానిలో అఘాయిత్యం జరిగితే ప్రపంచమంతా స్పందించడం, దానికి రాజ్యాంగ బద్ధమైన నిర్భయ చట్టం వచ్చిందని, రాష్ట్రంలో ఒక రెడ్డి అమ్మాయికి అఘాయిత్యం జరిగితే అన్ని వర్గాల సమాజం స్పందించిందని, రాత్రికి రాత్రే నిందితులను కేసు రీక్రియేషన్ పేరుమీద ఎన్‌కౌంటర్ జరిగిందని, కానీ అనగారిన వర్గాల స్త్రీలపై అఘాయిత్యాలు జరిగితే న్యాయం నత్తనడకన కూడా నడవడం లేదని అన్నారు. సగభాగం మహిళలకు అవమానమే జరుగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నూతన మహిళా దృక్పథం సాధిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు శ్వేత, కరుణ, భాగ్యలక్ష్మి, బాలమణి, మమత, సంతోష, పోచమ్మ, పద్మ, భావనప్రీతి, అంజలి, సిరి తదితరులు ఉన్నారు.

రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**కొండపాక, మార్చి 8, ప్రభాతవార

కొడుపాకలో మండల స్థాయి క్రీడలు

పాపన్నపేట, మార్చి 8, ప్రభాతవార్త: మండలంలోని కొడుపాక గ్రామంలో ఈ నెల 11, 12వ తారీఖులలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు కొడుపాక స్పోర్ట్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. పోటీలను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరవుతున్నట్లు వివరించారు. కబడ్డీ, వాలీబాల్, డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకున్న జట్లకు 8వేల రూపాయలు, రెండవ స్థానాన్ని కైవశం చేసుకున్న జట్లకు 5వేల రూపాయలు, మూడో స్థానంతో సరిపెట్టుకున్న జట్లకు 3వేల రూపాయలను బహుమతిగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. డ్యాన్స్ పోటీల్లో మొదటి బహుమతి 6వేలు, రెండవ బహుమతి 4వేలు ఇవ్వనున్నామన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, క్రీడాకరులకు భోజన వసతి సైతం ఏర్పాటు చేశామన్నారు. పూర్తి వివరాలకు 9491680520, 9603520986లో సంప్రదించాలన్నారు.

చీకూర్తిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, మార్చి 8, ప్రభాతవార్త: మండలంలోని చీకూర్తి గ్రామంలో ఉపాధి హామి పథకంలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజా కార్యక్రమాలు నిర్వ హించి పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనులు చేపడుతోందన్నారు. ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చందప్ప, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవికుమార్, గ్రామ సర్పంచ్ సరోజిని భూమారెడ్డి, రత్నాపూర్ సర్పంచ్ రవికుమార్, అత్మూర్ మాజీ సర్పంచ్ రాజు పాటిల్, జనార్ధన్‌రెడ్డి, బస్వరాజ్ పాటిల్, నాయకులు చంద్రశేఖర్, రవికుమార్, అడవిరెడ్డి, అజీజ్, రామకృష్ణరెడ్డి, అశోక్ మహారాజ్, గోపాల్‌రెడ్డి, వాఫుల్, ఇజ్రాయిల్ బాబి, అధికారులు క్రిష్ణ పాల్గొన్నారు.

రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న నీలం మధు

పటాన్‌చెరు, మార్చి8 ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మండల స్థాయి మేధరి కుల సంఘం ఈ నెల 12న ఆదివారం జిన్నారం గ్రామంలో మేధరి కుల సంఘం విస్తృత స్థాయి సమావేశం, అలాగే మండల కార్యవర్గ నూతన కమిటీ, ఏర్పాట్లు, రాజ్యాధికారంలో మేధరి కుల నాయకుల పాత్ర తదితర అంశాలపై చర్చ కార్యక్రమాలకు జిల్లాలోని మేధరి సంఘం నాయకులు విచ్చేస్తున్న సందర్భంగా అందరికీ భోజనాల నిమిత్తం బీఆర్ఎస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ రూ.20 వేల ఆర్థిక సహాయం జిల్లా మేధరి సంఘం ప్రచార కార్యదర్శి లక్ష్మీనారాయణకు బుధవార అందజేశారు. ఈ కార్యక్రమంలో మేధరి శేఖర్, సత్యనారాయణ, ప్రవీన్, ఎండి. సాజిత్, సాయిరెడ్డి, వీర్నాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మార్చి8 ప్రభాతవార్త:

ఈ నెల 17వ తేదీన పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్‌చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు నాలుగు రోజుటపాటు ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో భక్తిభావం పెంపొం దించేందుకు నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అంది స్తున్నామని తెలిపారు.గ్రామ ఉప సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ప్రారంభం

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సతీమణి సుజాత దంపతులు

కౌడిపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

కౌడిపల్లిలో తన సొంత ఖర్చులతో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత ఆలయాలైన రేణుకా మాత, శ్రీహనుమాన్, పోచమ్మ దేవాల యాల వద్ద బుధవారం వేదబ్రాహ్మణుల మంత్రాల నడుమ ఘనం గా విగ్రహప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఉత్సవాలలో భాగంగా పురోహితులు రాజశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయాల వద్ద గణపతి పూజ హోమ ం పుణ్య వచనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సతీమణి సుజాత దంపతులు పాల్గొని పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలం దరూ సుఖ సం తోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపా రు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటే శ్వరరెడ్డి గ్రామ వా ర్డు మెంబర్లు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్మిషన్లను ప్రకటించిన యూనివర్సిటీ

బెంగళూరులోని అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం జాతీయ విద్యా విధా నం 2020కి అనుగుణంగా రూపొందించబడిన నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యూయేట్ ప్రోగ్రామ్‌లకు అడ్మిషన్లను ప్రకటించింది. ఈ ప్రోగ్రామ్‌లు సామాజికంగా అత్యంత ప్రేరేపితమైన వాటిని సిద్ధం చేయ డం పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అడ్మిషన్ ప్రాసెస్ దర ఖాస్తు చేసుకుందుకు చివరి తేదీ ఈ నెల మార్చి 9, జాతీయ ప్రవేశప రీక్ష మార్చి 9,వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఏప్రిల్-మే, అడ్మిషన్ అఫర్లు మే, తరగతుల ప్రారంభం జూలై చివరిలో ఉటుందని ఆ సంస్థ తెలిపింది.

ఎంపిపి అధ్యక్షులు అంజమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఆరోగ్య మహిళ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పిఆర్‌టియు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

చౌటకూరులో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి హనుమంతరావు

సీఎం కేసీఆర్ నాయకత్వంలో
మహిళా సాధికారతకు పెద్దపీట

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మార్చి8 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలోని మహిళల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమెన్స్ క్లినిక్స్ ప్రారంభించడం సంతోషకరమని, మహిళా సాధికారితకు పెద్దపీట వేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ఉమెన్స్ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య మహిళ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిం దని తెలిపారు. మహిళా క్లినిక్‌ల ద్వారా మహిళలకు సంబంధించి సాధారణంగా 18 సంవత్సరాలు నిండిన స్త్రీలకు సాధారణంగా వచ్చే వ్యాధులు, గర్భాశయ క్యాన్సర్, రక్తహీనత, మూత్రకోశ సంబంధిత వ్యాధులు, లైంగిక సంబంధమైన అంటు వ్యాధులు, అసహజమైన రుతుచక్ర సమస్యలు, శారీరక బరువు మేనేజ్‌మెంట్ పరీక్షలు చేసి వారికి అందుబాటులో ఉన్న వైద్య చేసి, లేకుంటా రిఫరల్ ఆసుపత్రులకు పంపించి పూర్తి వైద్యం అందించడానికి ప్రణాళిక తయారు చేసి మహిళల ఆరోగ్యం పట్ల ఫోకస్ చేయనున్నారని తెలిపారు. ప్రతి మంగళవారం ఓపీ ద్వారా మహిళలు అనే సమస్యలకు ఆయా క్లినిక్‌లలో వైద్యాన్ని పొందవచ్చని, ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ఇచ్చిన ఈ అవకాశానినన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పోరేటర్లు వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి, బూరు గడ్డ పుష్ప నగేష, సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, నగేష్ యాదవ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరులో..

చౌటకూరు, మార్చి 8, ప్రభాతవార్త: రాష్ట్ర, జిల్లా లీగల్ సర్వీసెస్ అదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన చౌటకూరులోని గ్రామ పంచాయితీ ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి, న్యాయమూర్తి హన్మం తరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు చట్టా లపై అవగాహన కల్పించారు.గ్రామ సర్పంచ్ వీరమణి మొ గులయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, విద్యా కమిటి చైర్మన్ సత్యగౌడ్, నాయకులు జాఫర్, రాములు, జోగిపేట కోర్టు న్యాయవాది షఫీర్ బేగ్, నరేష్, డ్వాక్రా సంఘాల మహిళలు, సిఒ కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

కరస్‌గుత్తిలో..

నాగల్‌గిద్ద, మార్చి 8, ప్రభాతవార్త: మండలంలోని కరస్ గుత్తి గ్రామంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్ర మాన్ని ఘనంగా జరుపుకున్నారు. గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్‌ను ఘనంగా సన్మానించి కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల ప్రాముఖ్య తపై వివరించారు. గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవీం దర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

ఎంపిపిని సన్మానించిన ఎమ్మెల్యే

న్యాల్‌కల్, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం ఎంపిపి అధ్యక్షులు అంజమ్మను జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఎమ్మెల్యే మండల పర్యటన చేయడంతో మం డలంలోని చీకూర్తి గ్రామంలో ఎంపిపిని ఘనంగా సత్క రించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీం దర్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయ కులు రవికుమార్, చంద్రప్ప, సరోజిని భూమా రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవికుమార్, రాజుపాటిల్, జనార్ధ న్‌రెడ్డి, బస్వరాజ్ పాటిల్, ఇజ్రాయిల్ బాబి, అజీజ్, రామ కృ ష్ణారెడ్డి, అడివిరెడ్డి, అశోక్ మహారాజ్, గోపాల్‌రెడ్డి, శాదు ల్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను సన్మానించి భర్త

పుల్కల్, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని భార్యను ఓ భర్త అందరి సమక్షంలో పూలమాల వేసి సత్కరించి అందిరిచే శభాష్ అనిపించుకున్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామం లోని జేఎన్టీయుహెచ్ జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు మేడి పాపయ్య తన అర్ధాంగిని పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాపయ్య మా ట్లాడుతూ మహిళలు ఇండ్లలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు.

సిపిఎల్ పరిశ్రమలో...

చౌటకూరు, మార్చి 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని సిపిఎల్ పరిశ్రమలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి బాగారెడ్డి, ప్రసన్నరావు, ఏ నాగభూషణం, మల్లారెడ్డి, చంద్రయ్య, సత్యనారాయణ, దేవరాజ్, విఠల్, ఖలీల్, లక్ష్మారెడ్డి, అడ్వకేట్ లక్ష్మి, ఐద్వా నాయకురాలు, ప్రజా నాట్య మండలి మండ జిల్లా సహాయ కార్యదర్శి సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ..

జహీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండలంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళలు సాధించిన ఘనతలను, సాధించాల్సిన కార్యాలపై మహిళలు వివరించారు. అన్ని రంగాల్లో రాణిం చాల్సిన అసవరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బ్రహ్మకు ఏమారి సంస్థ నిర్వాహకురాలు ఉషా బహెన్, ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు మారం వార్ కల్పన, ప్రధాన కార్యదర్శి మ్యాడం పద్మ, వినాయ, టీచర్ మానస జ్యోషి, న్యాయవాది అనూష, పద్మ, పీటీ ఇంచార్జి షానుబాయి, మ్యాడం సుధా, సం ఘం ప్రధాన కార్యదర్శి నామా రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, కే బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

మాణిక్ ప్రభు పాఠశాలలో..

పట్టణంలోని మాణిక్ ప్రభు మహేలాలోని మాణిక్ ప్రభు పాఠశాలలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెల్లి వెంకటయ్య పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్, మండలంలో..

న్యాల్‌కల్, మార్చి 8, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మిర్జాపూ ర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, హద్నూర్ గ్రామంలోని రైతు వేదికలో, మెటల్‌కుంట గ్రామంలోని పంచాయితీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధు లు, అధికారులు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. మిర్జాపూర్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను ఆస్పత్రి బాధ్యులు శాలువాలతో సత్కరించారు. ఆస్పత్రిలో డాక్టర్ జామ్‌జి , చంద్రశేఖర్, డాక్టర్ నురేప్ చక్రవర్తి, పిహెచ్ఎన్ శామల, హెడ్ నర్స్ శంకరయ్య, ఎంపిహెచ్ఇఒ మల్కాపురం మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు. హద్నూర్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మాతంశెట్టి వీరమణి, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, మెటల్‌కుంట గ్రామంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు ఆధ్వర్యంలో ..

జహీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: పట్టణంలోని జాగృతి డిగ్రి కళాశాలలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. పిఆర్‌టియు మండల అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్ అధ్యక్షతన జరి గిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటిఒ శ్రీని వాస్‌రెడ్డి, జాగృతి డిగ్రి కళాశాల యాజమాన్యం యం సుభాష్‌రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వరాలు, బాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యమూర్ అనిత, రేణుక దేవి, నాగయ్యస్వామిలు హాజరు కాగా కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, బాధ్యులు విఠల్, రత్నయ్య, స్వామి దాస్, చంద్రురాథోడ్, ము రళీధర్, అమర్‌నాథ్‌రెడ్డి, చిట్టిబాబు,అశోక్, నర్సింలు, ఆనంద్, రమేష్, ప్రసాద్, రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో..

సంగారెడ్డి బ్యూరో మార్చి 8,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిపిటి ఎఫ్ సంగారెడ్డిజిల్లాశాఖ ఆధ్వర్యంలో బుదవారం సంగా రెడ్డిలోని ఎల్లంకి కళాశాలలో అంతర్జాతీయ శ్రామిక మహి ళా పోరాట దినోత్సవాన్ని నిర్వహించారు.సంఘం జిల్లా ఉపాధ్యాక్షురాలు మర్రి ప్రశాంతి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు సంధ్య రాజ్యంగం మహిళా హక్కులు అనే అంశంపై సదస్సును నిర్వహిం చారు. మహిళలు సామాజికంగా, కుటుం బపరంగా, మానసికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తేనే మహిళా దినోత్స వానికి సార్థకత ఉందని అన్నారు.దశాద్దాల హళాల పోరాటల ద్వారానే మహిళలకు హక్కులు దక్కాయని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వక్తలు మహిళా దినోత్సవం ప్రాధ్యానత గురించి వివరించారు. సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.ఆశోక్ కుమార్,జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధానకా ర్యాదర్శి ఆనుముల రాంచందర్,రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యాక్షులు నాసర్ పటేల్,విజయ్ బాస్కర్,జిల్లా కార్యాద ర్శులు ఆశోక్ కుమార్,మల్లికార్జున్,పుండరీకం, సాంజశివుడు, బిచ్చయ్య, ఆమాలిని, చంద్రకళ,తార,సూరకళ, సత్యవాణి, జ్యోతి, శ్వేతా, వసంత, భవనేశ్వరి,సింధు, నందిని, విద్యావతి, అనిత, మిరియాల జ్యోతి,పద్మావతి,హేమలత, రాణి, సంతోజమ్మ, మంజూల, గాదావరి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో..

టిఎస్‌యుటిఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో సంగారెడ్డిలోని కెవల్ కిషన్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సదస్సును నిర్వహిం చారు.డిజిటల్ టెక్నాలజీ రంగంలో మహిళల సమా నత్వం అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర కార్యాదర్శి లక్ష్మి,ఆడ్వకేట్ రమ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యాదర్శి లు పాల్గొని మాట్లాడారు.సమావేశంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.సాయిలు,కోశాదికారి పి.శ్రీని వాస్‌రావు, జిల్లా కార్యాదర్శులుఎం. ఆమర్సేరి, అనురాధ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాదర్శి రమేష్,నాయకులు సుచరిత, విశాలక్షి,జ్యోస్న,కౌసల్య,విజయ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి ఐబిలో..

మహిళను సన్మానిస్తున్న దృశ్యం

సంగారెడ్డిలోని ఐబిలో మహిళా దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈకార్య క్రమంలో స్థానిక మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు పాల్గొని కేక్ కట్ చేశారు.

సిపిఎల్ పరిశ్రమలో మహిళా దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

మహిళా ఎంపిపిని సన్మానిస్తున్న దృశ్యం

మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పిహెచ్‌సిలో అంతర్జాతయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

మైత్రి మైదానంలో హోలీ కేళి

పటాన్‌చెరు, మార్చి8 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హోలీ పర్వదినం పురస్కరించుకొని మైత్రి మైదానంలో నిర్వహించిన హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. పటాన్‌చెరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎమ్మెల్యే జీఎం ఆర్‌కు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ గాయకురాలు తెలంగాణ తేజు ప్రియ పాడిన జానపద గీతాలు అందరిలో ఉత్సాహం నింపాయి. బీరంగూడ రాజ స్థానీ మార్వాడీలు తమ సాంప్రదాయ రీతలో ఎమ్మెల్యే జీఎంఆర్ఎస్ సమక్షంలో హోలీ పర్వదినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ఎస్ మాట్లాడుతు బేధ భావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలతో మొదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతోవసంత రుతువుకు నాంది పలుకుతూ నిర్వహించుకునే గొప్ప పండుగ హోలీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కొండాపూర్ మార్చి 8, ప్రభాతవార్త:

అప్పుల బాదలు భరించలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడని కొండాపూర్ ఎఎస్ఐ సూర్య తెలిపారు.మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్లేపల్లి రాజు(35)బుదవారం ఉదయం ఇంట్లో నుండి వెళ్ళి తన వ్యవసాయ భూమిలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. ఈమద్యన అతను కొత్తగా ఇల్లు కట్టుకున్నాడని,ట్రాక్టర్ కొనుగోలు చేశాడని, అప్పు విషయంలో బుద వారం భార్య భర్తుల చర్చించుకున్న తరుణంలో ఇంటినుండి వెళ్ళిన రాజు చెట్టుకు ఉరివేసుకున్నాడని అన్నారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కెసునమోదు చేసు కోని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

పదవులను అధిష్టించి ప్రతిభను చాటుతున్నారు
మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ప్రపంచంలో మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని..అంతరిక్షంలో, అత్యున్నత పదవులను అధిష్టించి తమ ప్రతిభను వెలిగెత్తి చాటుతున్నారని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని హై స్కూల్ మైదానంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, విద్య, రాజకీ య రంగాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుం దన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకలు అమలు చేస్తుం దన్నారు. మహిళల చొరవతోనే స్వచ్ఛ సిద్దిపేట సాధించుకున్నామన్నారు. మహిళల అరోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా వంద మహిళ ఆసుపత్రులను ఇందు లో భాగంగా జిల్లాలో 13 ఆసుపత్రులను ప్రారంభించుకోవడం జరిగింద న్నారు. ప్రతి మంగళవారం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుం దని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో మహిళ సమాఖ్య సంఘాలకు రూ.27 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందించారు. అలాగే మున్సిపాలిటీల పరిధిలో రూ.5 కోట్ల 34 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు. అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను మంత్రి హరీష్‌రావు శాలువాలు,మెమోంటలతో ఘనంగా సత్కరించారు. జిల్లా పరిష త్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా అదనపు కలెక్టర్ ముజామి ల్‌ఖాన్, సీపీ శ్వేత, మున్సి పల్ చైర్మన్ మంజులరాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, కొండం వనితరవీందర్‌రెడ్డి, బిసీ కార్పోరేషన్ ఈడీ సరోజన, మహిళ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సంప త్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పె